**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

తేది : 25 అక్టోబరు, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : గుంటూరు జిల్లాలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాలను ముురుగు, వరదల నుండి కాపాడండి...**

**ఆర్యా!**

కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని10 పంచాయతీలలోని (పోతర్లంక, కృష్ణనగర్, తోకలవారి పాలెం, తిప్పలకట్ట, తడికలపూడి, కిష్కిందపాలెం, జువ్వలపాలెం, పెసర్లంక, పెదలంక, చింతమోటు)12 గ్రామాల్లో సుమారుగా పదివేల ఎకరాల లంక భూములు సక్రమమైన వరద మేనేజ్మెంట్, డ్రైనేజ్ మేనేజ్‌మెంట్ లేక ఈ వరదల సందర్భంగా ముంపులో మునిగిపోయాయి. ప్రకాశం బ్యారేజి నుండి విడుదల చేసే వరద ప్రవాహం లంక గ్రామాల భూములను ముంచెత్తుతుంది. అయితే ఈ వరద వెంటనే త్వరితంగా నదిలో కలవడానికి వీలుగా గతంలో ఉన్న ఏర్పాట్లు ఆక్రమణలకు గురయ్యాయి. రోడ్ల నిర్మాణం సందర్భంలో వరద నీటి ప్రవాహం గమనించకుండా నిర్మాణాలు జరిగాయి. ఫలితంగా ఈ నెలలో వచ్చిన వరదలతో లంక గ్రామాలలోని వ్యవసాయ భూములు, పంటలు నీట మునిగిపోయాయి. వందల కోట్ల నష్టం వాటిల్లింది. వేలాది ఎకరాల్లో పంటలు మానవ తప్పిదం కారణంగా చేతికి అందకుండా పోయాయి. కూలీలకు కనీసం నెల రోజులపాటు పనులు లేకుండా పోయింది. 2009 సంవత్సరాల్లో వచ్చిన వరదలు సందర్భంలోనే లంకల గ్రామాలలోని రైతాంగం, కూలీలు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం జరిగింది. మురుగు కాల్వల నిర్మాణం చేయాలని, వరదనీటి ప్రవాహానికి ఆటంకాలుగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అప్పటిలో మురుగు కాల్వల నిర్మాణానికి, వరద నీటిపారుదలకు ఏర్పాట్లు చేయడానికి ఆక్రమణల తొలగింపు కొరకు ప్రభుత్వం సర్వే చేసింది. అయితే దానిపై దృష్టి పెట్టి పూర్తి చేయలేదు. ఫలితంగా ఇప్పుడు వచ్చిన ఈ వరదల కారణంగా రైతు, వ్యవసాయ కూలీలు తీవ్ర నష్టాలకు గురిఅయ్యారు. ఇళ్ళు మునిగిపోయాయి. మురుగు నీటిలోనే కాపురాలు ఉండాల్సి వచ్చింది. ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలి.

ఇందుకోసం తక్షణ చర్యలు, దీర్ఘకాలిక చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాము.

తక్షణమే వరద మురుగు పోయే వాలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించాలి. గతంలో రోడ్ల మార్జిన్లో వరద ప్రవాహం అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించి పూడిక తీయించాలి.

**డిమాండ్స్:**

(1) ప్రధాన మురుగు కాల్వ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు గతంలో ఉన్న వాలు ప్రాంతాలలో నీటి వాలుకు ఆటంకమైన మెరకలను తొలగించాలి.

(2) గ్రామకంఠంలోని భూములను ఆక్రమించి వాలును అడ్డుకున్న ఆక్రమణలు తొలగించాలి.

(3) అవసరమైన చోట భూసేకరణ చేసి మురుగునీటి పారుదల ఏర్పాటు చేయాలి.

(4) రోడ్ల నిర్మాణం నీటి వాలుకు అనుగుణంగా ఉండాలి. నీటి వాలుకు ఆటంకంగా మారిన రోడ్ల నిర్మాణాలను మార్చాలి. అవసరమైన అన్ని చోట్లా హైలెవెల్ వంతెనలు నిర్మించాలి.

పై సమస్యను పరిష్కరించడానికి తక్షణం సర్వే చేయడం చాలా అవసరం. అందుకు తగు ఆదేశాలు అధికారులకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

**అభివందనములతో...**

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి